
కథ



ఉర్దూ మూలం: సాదత్ హసన్ మంటో
తెలుగు: డా॥ ఇక్బాల్ చంద్

మధ్యానం రెండింటికి అమృత్‌సర్ నుండి బయలుదేరిన స్పెషల్ రైలు ఎనిమిది గంటల తర్వాత మొగల్‌పూర్ చేరింది. దారిలో ఎందరో హత్య గావించబడ్డారు. మరెందరో క్షతగాత్రులు ఇంకెందరో తప్పిపోయి అటూ ఇటూ సంచరిస్తున్నారు. ఉదయం పది గంటలు. నిర్వాసుల క్యాంపులో చల్లని నేలపై పడివున్న సిరాజుద్దీన్ కళ్ళు తెరిచి చూసాడు.

తన చుట్టూ శవాలూ ఆక్రందనలూ చేస్తున్న స్త్రీలూ, పిల్లలూ కన్పించారు. వారి శోకాలను అర్థం చేసుకొనే శక్తి యుక్తులన్నీ అతనిలో హరించుకుపోయాయి. ఈ దృశ్యాన్ని చూసి అతను మరీ కృంగిపోయాడు. చాలాసేపటి వరకు ఆకాశాన్ని చూస్తుండిపోయాడు. క్యాంపు పరిసరాలన్నీ ఆర్తనాదాల్తో మారుమోగుతున్నాయి. గానీ ఆ శబ్దాలేవీ ముసలి సిరాజుద్దీన్‌కు వినబడటం లేదు. అతని చెవులు మూసుకొనిపోయాయి. ఇప్పుడె వరైనా అతనిని చూస్తే అతడు సుదీర్ఘ దుఃఖంలో మునిగివున్నాడు అని అనుకొంటారు. కాని అలా లేదు. అతడు సబ్ కాన్షియస్ మత్తులో వున్నాడు. అచేతనంగా వున్నాడు. అతని ప్రపంచమంతా శూన్యమావరించి వుంది.

నీలాకాశాన్ని చూస్తున్న అతని దృష్టి మండుతున్న సూర్యునిపై నిలిచింది. తీక్షణమైన సూర్యకిరణాలు అతని అణువణువునా ప్రసరించి అతని అస్తిత్వాన్ని మేల్కొల్పాయి. అతని మెదడులో ఎన్నో దృశ్యాలు పరిగెత్తడం మొదలుపెట్టాయి. దోపిడి, అగ్ని, పారిపోవడం, స్టేషన్, తుపాకిగుళ్ళు...రాత్రి ఇంకా సకీనా సిరాజుద్దీన్ లేచి నిల్చొని ఆ జనసముద్రంలో ఒక ఉన్మాదిలా వెతకడం మొదలుపెట్టాడు.

గత మూడు గంటల్నించి నిర్విరామంగా సకీనా...సకీనా... అని అరుస్తూనే వున్నాడు. క్యాంపును వ్యాపించివున్న బూడిదలో వెతుకుతూనే వున్నాడు. కాని, అతని యవ్వనవతి అయిన ఏకైక కూతురి జాడ మాత్రం దొరకలేదు. నలుదిక్కులు ఎటు చేసినా ఘోరాతిఘోరంగా ఉంది. ఒకడు తన బిడ్డను వెతుకుతున్నాడు, మరొకతడు తన తల్లిని వెతుకుతున్నాడు. ఇంకొకతడు తన భార్యని, వేరొకడు తన కూతురిని వెతుకుతున్నాడు.

సిరాజుద్దీన్ అలసిపోయి వొకచోట కూర్చొని ఆలోచించడం మొదలుపెట్టాడు. అసలు తన కూతురు సకీనా ఎప్పుడు ఎక్కడ ఎలా తప్పిపోయిందా అని గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. సిరాజుద్దీన్ ఆలోచనలు అటు భ్రమించి ఇటు భ్రమించి చివరికి ఉదరం చీల్చగా పేగులన్నీ బైటికి వచ్చిపడి వున్న తన భార్య శవం దగ్గరికి వొచ్చి నిలుస్తున్నాయి. తర్వాత ఇంకేమీ ఆలోచించలేకపోయాడు.

సకీనా తల్లి చనిపోయింది. ఆమె సిరాజుద్దీన్ కంటిముందు తన ప్రాణాన్ని వొదిలింది. ఆమె చనిపోతూ చనిపోతూ సకీనా ఎక్కడ వుంది అని అడిగింది. నన్ను వదిలిపెట్టండి. సకీనాను తీసుకొని తొందరగా ఇక్కడినుండి పారిపోండి అంటూ మరణించింది.

అతని వెంట సకీనా వుంది. ఇద్దరూ చెప్పులు లేని పాదాలతో పరిగెడుతున్నారు. సకీనా గుండెల మీద కప్పుకున్న దుప్పట్ట జారి కింద పడింది. సిరాజుద్దీన్ వొంగి దాన్ని తీసుకోబోయాడు "నాన్నగారూ వొదిలేయండి అంది సకీనా, గానీ సిరాజుద్దీన్ దాన్ని ఎత్తి తీసుకొన్నాడు.

ఇలా ఆలోచిస్తూ ఆలోచిస్తూ అనాలోచితంగా అతడు కోటు జేబులో చేయిపెట్టి ఒక గుడ్డను బైటికి తీసాడు. అది తప్పిపోయిన సకీనా దుప్పట్ట. మరి సకీనా ఎక్కడ వుంది?

అసలు తనతోపాటు సకీనాను స్టేషన్‌కు తీసుకొని వచ్చానా? తనతో రైలులో ప్రయాణించిందా? దారిలో బండిని దోపిడిదార్లు ఆపినప్పుడు స్పృహ తప్పి పడిపోయిందా? లేదా వాళ్ళు సకీనాను ఎత్తుకొని పోయారా? సిరాజుద్దీన్ మెదడుపై భారం వేసి ఎంత ఆలోచించినా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాడు.

సిరాజుద్దీన్ మెదడులో అన్నీ ప్రశ్నలే ప్రశ్నలు. ఒక్క సమాధానం లేదు. ఇప్పుడతనికి సానుభూతి అవసరం వుంది. నలుదిక్కులు ఎటుచూసినా అందరూ ఇటువంటివారే. అందరికీ అదే అవసరం, సిరాజుద్దీన్ మనసారా రోదించాలనుకున్నాడు. కానీ కన్నులు అతనికి సహాయం నిరాకరించాయి. మాయదారి కన్నీళ్ళు ఎక్కడికి పోయి దాగున్నాయో!

ఆరు రోజులు ఇలా గడిచాక సిరాజుద్దీన్‌లో కొంచెం చేతన వచ్చింది. ఇతనికి సహాయపడడానికి సిద్ధపడిన వాళ్ళని కలిశాడు. వాళ్ళు ఎనిమిదిమంది యువకులు. వాళ్ళకు ఒక వాహనం వుంది, బందూకులు వున్నాయి. సిరాజుద్దీన్ వారిని శతసహస్రాది ఆశీర్వచనాలందించి తన కూతురి ఆనవాలు గుర్తులను చెప్పనారంభించాడు. ఎర్రటి రంగు, బహు సుందరాంగి నాలా కాదు తన తల్లిరూపం. వయసు సుమారు పదిహేడు సంవత్సరాలు...

పెద్ద పెద్ద కన్నులు...పొడవైన నల్లటి వొత్తు కేశ సంపద. కుడి బుగ్గపై నల్లటి పుట్టుమచ్చ...నా ఏకైక కుమార్తె. వెతికిపెట్టండి. భగ

వంతుడు మీకు మేలు చేయుగాక!

ఒకవేళ కూతురు బతికివుంటే చాలా కొద్దిరోజుల్లోనే మేం వెతికి నీకు ఒప్పజెపుతాం అని ముసిలాడికి ఆ యువకులు చాలా ఆవేశంగా మాట ఇచ్చి అతనిలో విశ్వాసాన్ని నింపారు.

ఆ ఎనమండుగురు యువకులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని అమృత్‌సర్ వెళ్ళారు. ఎందరో స్త్రీలు, పిల్లల్ని రక్షించి వారి వారికి అప్పగించారు. అలా పదిరోజులు గడిచిపోయాయి గాని వారికి సకీనా ఎక్కడా కన్పించలేదు.

వారు ఈ పనిపైనే ఒకరోజు అమృత్‌సర్ వెళ్తుంటే ఒకచోట రోడ్డు పక్క ఒక బాలిక కన్పించింది. వాహనం మోత విని అమ్మాయి భయ పడి పరిగెత్తడం మొదలుపెట్టింది.

ఆ యువకులు వాహనాన్ని ఆపి ఆ అమ్మాయి వెంటబడి పట్టుకు న్నారు. అమ్మాయి చాలా అందంగా ఉంది. కుడిబుగ్గపై పుట్టుమచ్చ. ఒక యువకుడు భయపడకు భయపడకు నీ పేరు సకీనా కదా!

అమ్మాయి ముఖం పాలిపోయింది. ఏమీ మాట్లాడలేదు. అయితే ఆ యువకులందరూ ఆమెకు ధైర్యవచనాలు పలికి నమ్మకం కలిగిం చారు. అప్పుడామె ధైర్యం తెచ్చుకొని సిరాజుద్దీన్ కూతురు సకీనానే అని ఒప్పుకుంది.



ఆ యువకులు సకీనా ప్రతీ విచారాన్ని పోగొట్టారు. ఆమెకు తిన డానికి ఆహారం ఇచ్చారు. తాగడానికి పాలు ఇచ్చారు. వాహనంలో కూర్చోబెట్టారు. దుప్పట్ట పోగొట్టుకోవడంవల్ల తన రెండు చేతుల్తో గుండెల్ని దాచుకోవాలనే అసఫల ప్రయత్నం చేస్తుందా యువతి. ఇది గమనించి ఒక యువకుడు తన కోటు తీసి ఆమెకు ఇచ్చాడు.

సకీనా శవం వంటి శరీరం కంపించింది. కదలలేక కదలలేక పోతున్న చేతుల్తో పైజామా నాడాని విప్పి పైజామాని మోకాళ్ళవరకు కిందికి దించింది (తెరువ్ అన్న ఒక్క శబ్దం విన్పించింది ఆమెకి) ముసలి సిరాజుద్దీన్ సంతోషంతో అరిచాడు. బతికే వుంది. నా బిడ్డ బతికే వుంది.


చాలా రోజులు గడిచిపోయాయి. సిరాజు ద్దీన్‌ను తన కూతురి సమాచారం ఇంకా దొరకలేదు. ప్రతీరోజు విధిగా విభిన్న నిర్వా సితుల క్యాంపులూ ఆఫీసుల చుట్టూ సకీనా కోసం తిరిగినా ఆచూకీ దొరకలేదు. తన కూతురు బతికి వుంటే తనకు అప్పగిస్తా నన్న ఆ యువకుల క్షేమం కోసం ప్రతిరోజు రాత్రి నిద్ర పోగొట్టుకొంటూ చాలాసేపటి వరకు వారికోసం ప్రార్థిస్తూ ఆశీర్వచనాల్ని అందిస్తుంటాడు. అవును ఏదో ఒకరోజు తన కూతుర్ని తనకు ఆ యువకులు తప్పనిసరిగా ఒప్పజెబుతారన్న విశ్వాసం అతనిది.

ఒకరోజు క్యాంపులో సిరాజుద్దీన్ ఆ రజాకారు స్వయం సేవక యువకులను చూశాడు. వాళ్ళు ఆ వాహనంలో కూర్చొని వున్నారు. ఆ వాహనం కదలబోతుంది. "బిడ్డా! నా సకీనా సంగతేమన్నా తెలి సిందా?"

అందరూ ఏక కంఠంతో ఆ... తెలుస్తుంది... తెలుస్తుంది ...అన న్నారు. వాహనం కదిలిపోయింది.

సాయంత్రంవేళ... క్యాంపులో సిరాజుద్దీ న్ కూర్చున్నచోట ఏదో గందరగోళం మొద లైంది. నలుగురు మనుషులు ఏదో ఎత్తుకొని వస్తున్నారు. అతను విచారిస్తే తెలిసిన విష యమేమిటంటే- ఎవరో అమ్మాయి రైల్వేలైను పక్కన స్పృహ లేకుండా పడివుంటే ఆమెను తీసుకొని వస్తున్నారు. సిరాజుద్దీన్ వాళ్ళ వెనుకే కదిలాడు. ఆ మనుషులు ఆ అమ్మా యిని హాస్పిటల్ వాళ్ళకు అప్పజెప్పి వెళ్ళిపో యారు.

కొంచెంసేపు సిరాజుద్దీన్ హాస్పిటల్ బైట నిలి పిన కొయ్య స్తంభా నికి ఆనుకొని నిల్చున్నాడు. తర్వాత తొందర తొందరగా లోనికి వెళ్ళాడు. గదిలో ఎవరూలేరు. స్ట్రెచర్ వుంది. దానిపై ఒక శవం పడేసి వుంది. చిన్నచిన్న అడుగులు వేసు కొంటూ సిరాజుద్దీన్ అటు వైపు కదిలాడు. ఆకస్మికంగా గదిలో వెలుగువచ్చింది. సిరాజుద్దీన్ ఆ శవం బుగ్గన వున్న పుట్టుమచ్చ చూసి సకీనా... అని గొంతు చీల్చు కొని అరిచాడు.




ఆగదిలో దీపం వెలిగించిన డాక్టర్ అడిగాడు.

ఏమిటీ?

సిరాజుద్దీన్ నోటినుంచి ఒకే ఒక శబ్దం-

అయ్యా నేను...అయ్యా...నేను...

దీని తండ్రిని.

డాక్టర్ స్ట్రెచర్‌పై పడివున్న శవం దగ్గరికి వచ్చి నాడి పట్టుకొని పరీక్షించి సిరాజుద్దీన్‌తో కిటికీ 'తెరు వ్' అన్నాడు.

సకీనా శవం వంటి శరీరం కంపించింది. కదల లేక కదలలేకపోతున్న చేతుల్తో పైజామా నాడాని విప్పి పైజామాని మోకాళ్ళవరకు కిందికి దించింది (తెరువ్ అన్న ఒక్క శబ్దం విన్పించింది ఆమెకి)

ముసలి సిరాజుద్దీన్ సంతోషంతో అరిచాడు. బతికే వుంది. నా బిడ్డ బతికే వుంది.

డాక్టర్ తల నుండి అరికాలు వరకు చెమటల్తో తడిసి ముద్దయినాడు.